www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 4 జనవరి 2025

పారిశుధ్య పనుల్లో చర్యలు తీసుకుంటాం

మున్సిపల్ కమిషనర్ అంజయ్య

ప్రజాశక్తి - నరసాపురం

పట్టణంలోని అన్ని వార్డుల్లో పారిశుధ్య ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ కమిషనర్ ఎం.అంజయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని 14, 24వ వార్డుల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో సంపూర్ణ పారిశుధ్య పనుల పేరుతో ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని చెప్పారు. ప్రతిరోజూ డ్రెయిన్స్ శుభ్రం చేసేలా, మురుగు నిల్వ ఉండకుండా చూసేలా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని శానిటరీ అధికారులను ఆదేశించారు. అనంతరం సంక్రాంతి సంబరాలు సందర్భంగా శ్రీశ్రీశ్రీ గోగులమ్మ గుడి దగ్గర గల కబడ్డీ స్టేడియంలో పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎఇ నవ్య, శానిటరి ఇన్‌స్పెక్టర్ జివిఎం.పాత్రుడు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భారీ ప్రదర్శనలో నేతలు

హక్కుల పరిరక్షణ కోసం..

పోరాటాలు ఉధృతం

వామపక్ష, లౌకిక, ప్రజాతంత్ర శక్తులతో కలిసి ఐక్య ఉద్యమాలు

సిపిఎం 26వ జిల్లా మహాసభ ప్రారంభం సందర్భంగా బహిరంగ సభలో నేతలు

తొలిరోజు భారీ ప్రజా ప్రదర్శన, నినాదాలతో మార్మోగిన రెండో బార్డోలి భీమవరం

ఆకట్టుకున్న కళా రూపాలు

రెండో బార్డోలిగా పేరొందిన భీమవరంలో సిపిఎం 26వ జిల్లా మహాసభ ఉత్సాహపూరిత వాతావరణంలో చైతన్య స్ఫూర్తితో అత్యంత ఘనంగా ప్రారంభమయ్యాయి. మహాసభ సందర్భంగా కొత్త బస్టాండ్ కేశవరావు హైస్కూల్ నుంచి పాత బస్టాండ్ వరకూ నిర్వహించిన మహా ప్రజా ప్రదర్శన, బహిరంగ సభకు జిల్లా నలుమూలల నుంచి పెద్దసంఖ్యలో పార్టీ శ్రేణులు తరలొచ్చాయి. డప్పు వాయిద్యాలు, కళారూపాలు, నృత్యాలు, కోలాటాలు చేస్తూ ఉత్సాహంగా కదిలారు. అల్లూరి నామస్మరణ దారి పొడవునా మార్మోగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేసిన నినాదాలతో పట్టణం హోరెత్తింది. బహిరంగ సభ ప్రాంతం అల్లూరి సీతారామరాజు ప్రాంగణం కళకళలాడింది. అరుణ పతాకాల రెపరెపలతో ఆ ప్రాంతంతోపాటు భీమవరం ఎరుపెక్కింది.

మహాసభలో అభివాదం చేస్తున్న నేతలు

ప్రజాశక్తి - భీమవరం

భీమవరంలో సిపిఎం 26వ జిల్లా మహాసభ శుక్రవారం ప్రారంభమైంది. తొలిరోజు నిర్వహించిన ప్రదర్శన, బహిరంగ సభకు సిపిఎం శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, వివిధ రంగాల ఉద్యోగులు, కార్మికులు, స్కీమ్ వర్కర్లు, రైతులు, కౌలురైతులు, వ్యవసాయ కార్మికులు, సామాన్య ప్రజానీకం వేలాదిగా తరలొచ్చారు. ఈ సందర్భంగా కొత్త బస్టాండ్ వద్ద ఉన్న కేశవరావు హైస్కూల్ నుంచి భారీ ప్రజా ప్రదర్శన నిర్వహించారు. సిపిఎం భారీ పతకాలతో అగ్రనేతలు వి.ఉమామహేశ్వరరావు, మంతెన సీతారాం, జిల్లా కార్యదర్శి బి.బలరాం, ఇతర నేతలు ప్రదర్శనలో అగ్రభాగాన ముందు వరుసలో ఉండగా వారి వెనకాల ముఖ్యనేతలు మహిళా నేతలు, కార్మికులు జెండాలతో ప్రదర్శనలో ముందుకు సాగారు. 26వ మహాసభ సభ సూచికగా 26 సిపిఎం పతాకాలతో ప్రదర్శనలో ముందువరుసలో ఉన్నారు. డిజె శబ్దాలు, తీన్మార్ వాయిద్యాలు, కళారూపాల ప్రదర్శనలతోపాటు కార్మికులు నృత్యాలు చేసుకుంటూ ముందుకు సాగారు. ఉండి బిసి కాలనీ, ఆకివీడు స్టేషన్ రోడ్డుకు చెందిన బాలబాలికలు, ఆచంటకు చెందిన మహిళలు ప్రదర్శించిన కోలాటం అందర్నీ ఆకర్షించాయి. ప్రదర్శనలో దారి పొడవునా చిన్నారులు, మహిళలు కోలాటం చేస్తూ ఉత్సాహంగా కదిలారు. కొత్త బస్టాండ్ కేశవరావు హైస్కూల్ నుంచి ప్రారంభమైన ఈ ప్రదర్శన అన్నపూర్ణ థియేటర్ రోడ్డు, పోలీసుబొమ్మ సెంటర్, ప్రకాశం చౌక్, అంబేద్కర్ సెంటర్, బాంబే స్వీట్ సెంటర్, వెంకటేశ్వరస్వామి గుడిసెంటర్, గాంధీచౌక్ మీదుగా పాత బస్టాండ్ వద్ద అల్లూరి సీతారామరాజు ప్రాంగణం వరకూ సాగింది. దీంతో పట్టణమంతా ఎరుపుమయమైంది. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించాలని, ప్రాణత్యాగాల ఫలితంగా సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంటును పరిరక్షించాలని, పోలవరం నిర్వాసితులను ఆదుకోవాలని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయాలని, విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, కాలుష్యాన్ని అరికట్టాలని, ఉపాధి అవకాశాలు కల్పించాలని, ధాన్యంతోపాటు అన్ని పంటలకూ మద్దతు ధర కల్పించాలని, దళితులు, బలహీన వర్గాలు, మహిళలపై దాడులు అరికట్టాలని, అంబేద్కర్‌పై అమిత్‌షా వ్యాఖ్యలు ఖండించాలని, పార్లమెంట్‌లో అల్లూరి సీతారామరాజు విగ్రహం పెట్టాలని, అధిక ధరలు అరికట్టాలని, ఆక్వా రైతులను ఆదుకోవాలని, పేదల ఇళ్ల తొలగింపు ఆపాలని, పేదలకు మూడు సెంట్ల ఇంటి స్థలం, రూ.5 లక్షల ఇంటి రుణం ఇవ్వాలంటూ ప్రదర్శకుల నినాదాలతో పట్టణం హోరెత్తింది.

హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమాల ఉధృతం..

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో హక్కులు హరించుకుపోతున్నాయని, ఈ నేపథ్యంలో హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమాలు మరింత ఉధృతం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. పాత బస్టాండ్ వద్ద అల్లూరి సీతారామరాజు ప్రాంగణంలో జరిగిన బహిరంగ సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం అధ్యక్షత వహించారు. ముఖ్యవక్త ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ సెంటు భూమి లేక పేదలు నానా ఇబ్బందులు పడుతుంటే కూటమి ప్రభుత్వం అత్యంత తక్కువ లీజుకు ఐదు లక్షల ఎకరాల భూమిని అదానీకి కట్టబెట్టేందుకు నిర్ణయం తీసుకోవడం సిగ్గుచేటన్నారు. భీమవరంలో తొమ్మిది వేల టిడ్కో ఇళ్లు ఉన్నాయని, వీటిని నేటికీ పేదలకు కేటాయించలేదని అన్నారు. వేలకు వేలు అద్దెలు చెల్లించి లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లాకు చెందిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా మూడేళ్లపాటు ఉద్యమం సాగించి స్వాతంత్రోద్యమంలో కీలక భూమిక పోషించారన్నారు. అల్లూరిలా స్వాతంత్రోద్యమంలో పాల్గొన్న బిజెపి నేతలు ఎవరన్నా ఉన్నారా ప్రశ్నించారు. సనాతన ధర్మం కోసం మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌కు దాని గురించి తెలుసా అని ప్రశ్నించారు.

వామపక్ష, లౌకిక, ప్రజాతంత్ర శక్తులతో కలిసి ఐక్య ఉద్యమాలు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం

రానున్న రోజుల్లో జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి వామపక్ష, లౌకిక, ప్రజాతంత్ర శక్తులతో కలిసి ఐక్య ఉద్యమాలు విస్తృతం చేయనున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం నవరత్నాల పేరుతో డబ్బులు పంచిందని, కానీ ఎవరిని అడిగినా అసంతృప్తిగానే మాట్లాడేవారని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం సూపర్ సిక్స్ అని అధికారంలోకొచ్చాక బాదుడే బాదుడు ప్రారంభించిందని విమర్శించారు.

అల్లూరి స్ఫూర్తితో ఉద్యమాలు..

సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం



రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధన, విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం అల్లూరి స్ఫూర్తితో భీమవరం నుంచే పెద్దఎత్తున ఉద్యమం చేపట్టనున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం తెలిపారు. జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండా పెద్దఎత్తున నిరంతరం ఉద్యమిస్తుందన్నారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడి ప్రాణ త్యాగం చేసిన అల్లూరికి తగిన ప్రాధాన్యత ఇవ్వడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అల్లూరి విగ్రహాన్ని పార్లమెంట్లో పెట్టాలని డిమాండ్ చేశారు. చించినాడ బ్రిడ్జికి, ఆక్వా యూనివర్సిటీకి అల్లూరి పేరు పెట్టాలని కోరారు. పాత బస్టాండ్ వద్ద ఉన్న స్థలంలో అల్లూరి మెమోరియల్ నాలుగు అంతస్తుల భవనాన్ని నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. సభకు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.వాసుదేవరావు స్వాగతం పలుకగా, డి.కళ్యాణి వందన సమర్పణ చేశారు. ఈ బహిరంగ సభలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జెఎన్‌వి.గోపాలన్, చింతకాయల బాబూరావు, కేతా గోపాలన్, కౌరు పెద్దిరాజు, పివి.ప్రతాప్, కర్రి నాగేశ్వరరావు, సీనియర్ నేతలు కె.రాజా రామ్మోహన్‌రాయ్, పి.పూర్ణ, జుత్తిగ నరసింహమూర్తి, మాజీ ఎంఎల్‌ఎ దిగుపాటి రాజగోపాల్ పాల్గొన్నారు.

'పోలవరం' పరిహారంలో కోత..!

నిర్వాసితుల ఖాతాల్లో పునరావాస పరిహారం జమ

రూ.10 లక్షలు కాకుండా రూ.6.86 లక్షలు మాత్రమే చెల్లింపు

పదేళ్ల క్రితం నిర్ణయించిన పరిహారమే జమ

2017 తర్వాత 18 ఏళ్లు నిండిన యువతకు అన్యాయం

ఇంటి స్ట్రక్చర్ విలువ సొమ్ము పది శాతం కుటుంబాలకే జమ

పరిహారం జమపై ఆనందం ఉన్నా.. కోతపై ఆవేదన

2006కు ముందు సేకరణ భూములకు పరిహారంపై అయోమయం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

పోలవరం నిర్వాసితుల పరిహారం జమలో ప్రభుత్వం కోత పెట్టింది. ఎప్పుడో 2015లో నిర్ణయించిన ప్యాకేజీ సొమ్మునే జమచేస్తోంది. గత ప్రభుత్వం ప్రకటించిన రూ.పది లక్షల పునరావాస ప్యాకేజీ పరిహారాన్ని జమచేయకపోవడంతో నిర్వాసితులకు తీవ్ర అన్యాయం జరిగే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం పరిహారం సొమ్ము జమ చేస్తుండడంపై నిర్వాసితుల్లో సంతోషం వ్యక్తమవుతోంది. గత ప్రభుత్వం ప్రకటించిన రూ.పది లక్షల పరిహారం ఇవ్వకపోవడంపై ఆవేదన వ్యక్తమవుతోంది. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి 41.15 కాంటూరు పరిధిలో ముంపునకు గురయ్యే గ్రామాల్లోని కుటుంబాలకు శుక్రవారం పునరావాస పరిహారం సొమ్ము జమవుతోంది. దీంతో నిర్వాసితులంతా బ్యాంకులకు వెళ్లి తమ ఖాతాలో ఎంత సొమ్ము జమ అవుతుందో పరిశీలన చేసుకునేందుకు క్యూకట్టారు. పరిహారం సొమ్ము జమవుతోందని తెలియడంతో కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో కోలాహలం నెలకొంది. పోలవరం ప్రాజెక్టు 41.15 కాంటూరు పరిధిలో కుక్కునూరు మండలంలో బోనగిరి, చీరవల్లి, దామరచర్ల, గొమ్ముగూడెం, గంపనపెల్లి, కివ్వాక, కుక్కునూరు, రామచంద్రపురం సీతారామపురం మొత్తం ఎనిమిది గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల్లో మూడువేల కుటుంబాల వరకూ ఉన్నాయి. వేలేరుపాడు మండలంలో 4.15 కాంటూరు పరిధిలో ముంపునకు గురవుతున్న గ్రామాల్లో రుద్రంకోట, తాట్కూరుగొమ్ము, వేలేరుపాడు, రేపాకగొమ్ము, కన్నాయిగుట్ట, శ్రీరాంపురం, పూచిగొంది, నాళ్లవరంకాలనీ, నాళ్లవరం, నాగులగూడెం, కొయిదా, కట్కూరు, కన్నాయిగుట్ట, జగన్నాథపురం, చిగురుమామిడి, బుర్రెడ్డిగూడెం మొత్తం 17 గ్రామాలు ఉండగా మొత్తం 4,084 కుటుంబాలు ఉన్నాయి. ముంపు గ్రామాలకు సంబంధించి 2015లో అప్పటి టిడిపి ప్రభుత్వం ప్యాకేజీని నిర్దేశించింది. గిరిజనులకు పునరావాస ప్యాకేజీ రూ.6.86 లక్షలు, గిరిజనేతరులకు రూ.6.36 లక్షల చొప్పున ప్రకటించింది. అప్పటి ప్రభుత్వం ప్యాకేజీ ప్రకటించిందే తప్ప పరిహారం మాత్రం జమచేయలేదు. ఇంతలో 2019 ఎన్నికలు వచ్చాయి. తాము అధికారంలోకి వస్తే పోలవరం నిర్వాసితుల పునరావాస ప్యాకేజీ రూ.పది లక్షలు ఇస్తామని, 2006కు ముందు సేకరించిన భూములకు రూ.ఐదు లక్షల చొప్పున పరిహారం ఇస్తామని వైసిపి ప్రకటించింది. ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ పాలనలో నిర్వాసితులకు పరిహారం జమచేయకుండా కాలయాపన చేసింది. పోలవరం ప్రాజెక్టు కాఫర్‌డ్యాం పూర్తికావడంతో గోదావరి చిన్నపాటి వరదకు సైతం కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో చాలా గ్రామాలు ముంపునకు గురవుతున్నాయి. దీంతో తమకు పరిహారం ఇస్తే గ్రామాలను ఖాళీ చేస్తామని అక్కడి నిర్వాసితులు ఎప్పటినుంచో కోరుతున్నా పాలకులు పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికాంలోకి వచ్చాక పోలవరం ప్రాజెక్టు పనులు వేగం పుంజుకున్నాయి. దీంతో 41.15 కాంటూరు పరిధిలో గ్రామాలను ఖాళీ చేయించాల్సి ఉంది. దీంతో నిర్వాసితులకు పరిహారం జమచేయడం ప్రారంభించింది.

రూ.పది లక్షల పరిహారం మాటంటేటి?

ప్రభుత్వం ఇప్పుడు జమచేస్తున్న పరిహారం 2015లో నిర్ణయించింది. దాదాపు పదేళ్లు గడిచిపోయింది. అప్పట్లో విలువ బట్టి ఈ పరిహారం నిర్ణయించారు. తర్వాత వైసిపి ప్రభుత్వం పరిహారం రూ.పది లక్షలు ఇస్తామని చెప్పింది. రూ.పది లక్షల చొప్పున పరిహారం ఇస్తేనే నిర్వాసితులకు అన్ని విధాలుగా న్యాయం జరుగుతుంది. ప్రభుత్వం మాత్రం అందుకు విరుద్ధంగా పాత ప్యాకేజీ రూ.6.86 లక్షలు మాత్రమే జమచేస్తోంది. తాము హామీ ఇవ్వలేదంటూ తప్పించుకునే విధంగా వ్యవహరిస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పరిహారం జమపై నిర్వాసితుల్లో ఆనందం వ్యక్తమవుతున్నా రూ.పది లక్షల పరిహారం జమచేయకపోవడంపై తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. అంతేకాకుండా 2017కు ముందు 18 ఏళ్లు నిండిన వారికి మాత్రమే పునరావాస పరిహారం జమచేస్తున్నట్లు చెబుతున్నారు. పదేళ్ల కాలంలో 18 ఏళ్లు నిండిన వారు చాలా మంది ఉన్నారు. వాళ్లకు పరిహారం విషయంలో అన్యాయం జరుగుతున్న పరిస్థితి నెలకొంది. పరిహారం జమవుతుండడంతో ఇంటి స్ట్రక్చర్ విలువ జమసొమ్ములపై నిర్వాసితుల్లో చర్చ నడుస్తోంది. ఇప్పటివరకూ పది శాతం కుటుంబాలకు ఇంటి స్ట్రక్చర్ సొమ్ములు జమైనట్లు చెబుతున్నారు. పూర్తిస్థాయిలో స్ట్రక్చర్ సొమ్ములు జమచేస్తారో లేదో చూడాల్సి ఉంది. శుక్రవారం సాయంత్రానికి చాలా కుటుంబాలకు పరిహారం సొమ్ము జమైంది. మిగిలిన వారికి జమవుతూ ఉండడంతో శనివారానికి అందరికీ జమయ్యే అవకాశం కనిపిస్తోంది. 2006కు ముందు సేకరించిన భూములకు పరిహారం ఇవ్వాలని నిర్వాసితులు కోరుతున్నారు. .

నేషనల్ హైవే భూ సేకరణ పనులు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో ఎన్‌హెచ్-165కి సంబంధించి భూ సేకరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరం వద్ద జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన పామర్రు-దిగమర్రు నేషనల్ హైవే-165 భూ సేకరణలో భాగంగా ఆరు కిలోమీటర్ల పరిధిలో ఆకివీడు మండలంలోని ఆకివీడు, దుంపగడప, అజ్జమూరు గ్రామాలకు చెందిన భూములకు సంబంధించి భూసేకరణ అధికారి, భీమవరం ఆర్‌డిఒ తయారుచేసిన అవార్డులపై నేషనల్ హైవే అథారిటీ ఫైల్ చేసిన ఆర్బిట్రేషన్‌పై ఎన్‌హెచ్ అధికారులతో, భూ యజమానులతో విచారణ నిర్వహించారు. ఈ సందర్భంలో భూ యజమానులకు పరిహారం అందజేసే విషయంలో అభ్యంతరాలను నమోదు చేశారు. భూ సేకరణ నిర్వహిస్తున్న మూడు గ్రామాల్లో భూమికి సంబంధించిన కొలతలు, భూ యజమానుల పేర్ల తప్పొప్పుల సవరణ ఫిర్యాదుల స్వీకరణకు ఒక తేదీని ఖరారు చేసి సంబంధిత భూ యజమానులు, నేషనల్ హైవే అధికారులతో గ్రామసభలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఆర్‌డిఒ కె.ప్రవీణ్ కుమార్‌రెడ్డి, జిల్లా కలెక్టరేట్ ల్యాండ్ సూపరింటెండెంట్ సిహెచ్ రవికుమార్, నేషనల్ హైవే-165 ఎఇ ఖాజా, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్తాం

ప్రజాశక్తి - ఉండి

ఉపాధ్యాయుల ప్రధాన సమస్యలైన డిఎ బకాయిలు, జిఒ నంబర్ 117 రద్దు, సిపిఎస్ రద్దు వంటి అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు నోబుల్ టీచర్స్ అసోసియేషన్ కృషి చేస్తోందని అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిఎస్ఎన్.రాజు అన్నారు. శుక్రవారం సాయంత్రం ఉండి పులిగుమ్మ స్కూల్ వద్ద మండల అధ్యక్షులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న రాజు మాట్లాడుతూ మండలంలోని కొంతమంది ఉపాధ్యాయులు నోబెల్ టీచర్స్ అసోసియేషన్‌లో చేరగా వారిలో మండల గౌరవాధ్యక్షులుగా టి.రాబర్ట్, జిల్లా కార్యదర్శిగా సాల్మన్ రాజు, అసోసియేట్ అధ్యక్షులుగా గుబ్బల తేజను ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నట్లు తెలిపారు. హైస్కూల్ ప్లస్‌లో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్లకు అర్హత కలిగిన వారికి జూనియర్ లెక్చరర్‌గా ఉద్యోగోన్నతి కల్పించాలని, ఇప్పటివరకూ బకాయి డిఎలను వెంటనే విడుదల చేయాలని, జిఒ 117ను రద్దు చేయాలని తదితర అంశాలను ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి డి.రాజేష్, సభ్యులు పాల్గొన్నారు.

పకడ్బందీగా మావుళ్లమ్మ జాతర ఏర్పాట్లు

జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - భీమవరం టౌన్

శ్రీ మావుళ్లమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల ఏర్పాట్లను పగడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో డిఆర్‌ఒ మొగిలి వెంకటేశ్వర్లు అధ్యక్షతన, సానిక ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు సంయుక్తంగా శ్రీ మావుళ్లమ్మ అమ్మవారి 61వ జాతర మహోత్సవ ఏర్పాట్లపై వివిధ శాఖ అధికారులతో కన్వర్జెన్సీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌ఒ మాట్లాడుతూ జనవరి 13 నుంచి ఫిబ్రవరి 14 వరకు నిర్వహించే భీమవరం శ్రీమావుళ్లమ్మ జాతర మహోత్సవాలలో భక్తులకు ఏవిధమైన అసౌకర్యం కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. పోలీస్ శాఖ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలన్నారు. షిఫ్టులు వారీగా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని, తాగునీరు, టాయిలెట్స్ ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున లడ్డు, పులిహోర, ప్రసాదాలకు లోటు లేకుండా తయారీకి అదనపు సిబ్బందిని నియమించాలని దేవస్థాన అధికారులకు సూచించారు.

భీమవరం ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ భీమవరం శ్రీమావుళ్లమ్మ అమ్మవారు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధిగాంచినారన్నారు. గత 60 సంవత్సరాలుగా శ్రీమావుళ్లమ్మ అమ్మవారి జాతరను నీరుల్లి, కూరగాయల వర్తక సంఘం ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తేనే జాతర మహోత్సవాలను విజయవంతం చేయడం జరుగుతుందన్నారు. జనవరి 13, 14, 15 తేదీల్లో ఇతర రాష్ట్రాల నుంచి వేలాదిమంది భక్తులు వస్తారని, ఇందుకు తగిన ఏర్పాట్లను పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్‌పి వి.భీమరావు, ఆర్‌డిఒ కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా దేవాదాయ శాఖ అధికారి ఇ.సుబ్బారావు పాల్గొన్నారు.

రైతాంగ సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - పెంటపాడు

రైతాంగ సమస్యలను పరిష్కరించాలని 38 రోజులగా ఢిల్లీలో నిరాహార దీక్షలు చేస్తున్న దల్లేవాల్ ఆరోగ్యం క్షీణిస్తున్నా.. ఈ దేశ ప్రధానికి చీమకుట్టినట్టు కూడా లేదని రైతు సంఘం నాయకులు చిర్ల పుల్లారెడ్డి, సిపిఎం మండల కన్వీనర్ సిరపరుపు రంగారావు విమర్శించారు. ఈ దేశంలో ఉన్న రైతాంగ సమస్యలు పరిష్కరించాలని మూడు సంవత్సరాల క్రితం రైతులు నల్ల చట్టాలకి వ్యతిరేకంగా చేసిన పోరాటాలకి దేశ ప్రధాని నల్ల చట్టాలు వెనక్కి తీసుకుని రైతుల సమస్యలు పరిష్కరిస్తానని లిఖితపూర్వకంగా హామీ ఇచ్చినప్పటికీ ఇప్పుడు మరలా నల్లచట్టాలను అమలు చేయడానికి రాష్ట్రాలకు లిఖితపూర్వకంగా నల్లచట్టాలు అమలు చేయాలని ఆదేశాలు పంపించారన్నారు. ఈ ఆదేశాలు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తే రైతులు మరింత నష్టపోయే పరిస్థితి ఉంటుందని, మోడీ ప్రభుత్వం అధికారంలో వచ్చి ఈ పది సంవత్సరాల కాలంలో 4 లక్షల మంది సుమారు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని వారు తెలిపారు. ఈ దేశానికి అన్నం పెట్టే రైతులను కాదని, కార్పొరేట్ సంస్థలైన అదానీ అంబానీలకు ఈ దేశంలోని వ్యవసాయరంగాన్ని కట్టబెట్టడానికి ప్రత్యేక ప్రయత్నాలు జరుగుతున్నాయని వారు తెలిపారు. దల్లేవాల్ నిరాహారదీక్షకి అనేక రాష్ట్రాల నుంచి మద్దతు తెలుపుతున్నారని, సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నిమ్మకి నీరెత్తినట్టు ఉందని వారు తెలిపారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం రైతులతో చర్చలు జరిపి రైతాంగ సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు, పోరాటాలు జరుగుతాయని, దల్లేవాల్‌కి ఏదైనా కీడు జరిగితే కేంద్ర ప్రభుత్వానిదే బాధ్యతని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెనగంటి దుర్గా, కరక వెంకట్రావు, మరపట్ల దానయ్య, వీరబత్తుల దానయ్య, తాడి సుబ్బయ్య, మాదాసు శ్రీను, అడప ఆంజనేయులు పాల్గొన్నారు.

అపోహలు వీడి రక్తదానం చేయాలి

ఆర్‌డిఒ దాసిరాజు

రక్తదానం శిబిరం పరిశీలిస్తున్న ఆర్‌డిఒ

ప్రజాశక్తి - నరసాపురం

రక్తదానం ప్రాణ దానంతో సమానమని నరసాపురం ఆర్‌డిఒ దాసిరాజు అన్నారు. శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సిహెచ్.నాగరాణి సూచనల మేరకు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఏటా అనేక మంది సరైన సమయంలో రక్తం అందక ప్రాణాలను కోల్పోతున్నారన్నారు. ఇటువంటి వార్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రక్తదానంపై అపోహలను విడనాడి ప్రజలు రక్తదానం చేయాలన్నారు. ఈ శిబిరంలో రెవెన్యూ, కాలేజీ విద్యార్థులు, రెడ్‌క్రాస్ సిబ్బంది రక్తాన్ని సేకరించారు. తహశీల్దార్ టి.రాజరాజేశ్వరి, కమిషనర్ ఎం.అంజయ్య, ఆర్ఐ లక్ష్మీనారాయణ, చక్రి, ఎనుముల సతీష్ పాల్గొన్నారు.

హైస్కూల్లో డిఇఎస్‌పి పరిశీలన

ఉండి : ఈనెల 6వ తేదీ ఉండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంత్రి నారా లోకేష్ పర్యటన ఖరారు కావడంతో భీమవరం డిఇఎస్‌పి ఆర్‌జి.జయసూర్య శుక్రవారం ఉండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సిఎస్ఆర్ ఎంపిఎల్, డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణంరాజు సుమారు రూ.35 లక్షల వ్యయంతో అభివృద్ధి చేసిన తరగతి గదులను, పాఠశాల క్రీడా ప్రాంగణాన్ని మంత్రి నారా లోకేష్ ప్రారంభించనుండడంతో ముందస్తుగా హైస్కూలును పరిశీలించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.రామలక్ష్మిని ఏర్పాట్ల గురించి అడిగారు జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు కాగిత బుజ్జి, సీనియర్ నాయకులు ముదునూరి కృష్ణంరాజు, ఆకివీడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి.జగదీశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షురాలిగా లక్ష్మి

వీరవాసరం : మండలంలోని పంచాయతీ కార్యదర్శుల నూతన సంఘం ఎన్నిక వీరవాసరం ఎంపిడిఒ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏకగ్రీవంగా జరిగింది. గౌరవ అధ్యక్షులుగా దూసనపూడి పంచాయతీ కార్యదర్శి భూపతిరాజు శ్రీనివాసరావు, సంఘం మండల అధ్యక్షురాలు, వీరవాసరం పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, ఉపాధ్యక్షులుగా తోకలపూడి పంచాయతీ కార్యదర్శి దుర్గిబాబు, కార్యదర్శిగా మడుగు పోలవరం పంచాయతీ కార్యదర్శి మురళీ, కోశాధికారిగా పెర్కిపాలెం పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీని ఎంపిడిఒ అభినందించారు. అనంతరం ఎంపిడిఒ కిరణ్ కుమార్ చేతుల మీదుగా రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ జరిపారు.

సామాజిక సేవ అభినందనీయం

క్యాలెండర్ ఆవిష్కరణలో వడ్డీ రఘురాం నాయుడు

తాడేపల్లిగూడెం : డిగ్రీలు, బీటెక్‌లు పూర్తిచేసిన విద్యార్థులు తాడేపల్లిగూడెం పట్టణంలో వింగ్స్ ఆఫ్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ స్థాపించి, సామాజిక సేవలు చేయడం అభినందనీయమని ఏపి రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు వడ్డీ రఘురాం నాయుడు పేర్కొన్నారు. స్థానిక వింగ్స్ ఆఫ్ ఓల్డ్ స్టూడెంట్స్ స్వచ్ఛంద సేవా సంస్థ 2025 క్యాలెండర్, డైరీని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడేపల్లిగూడెంలో వింగ్స్ ఆఫ్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ కోవిడ్ సమయంలో కూడా విశిష్ట సేవలు అందించిందని గుర్తు చేశారు. చదువుకున్న విద్యార్థులు ఇటువంటి సేవలు అందిస్తూ మంచిపేరు తెచ్చుకోవడం అభినందనీయమని కొనియాడారు. వారికి ప్రభుత్వ సహకారం కావాల్సి వస్తే అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ గొర్రెల శ్రీనివాస్, వింగ్స్ ఆఫ్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు చిరివేళ్ల సాయి మహంతేశ్ పాల్గొన్నారు.

ఫ్రైడే డ్రైడే పాటించాలి

మలేరియా సబ్ యూనిట్ అధికారి లక్ష్మణరావు

తాడేపల్లిగూడెం : పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధులకు దూరంగా వుండవచ్చని తాడేపల్లిగూడెం మలేరియా సబ్ యూనిట్ అధికారి లక్ష్మణరావు సూచించారు. శుక్రవారం పట్టణ ఆరోగ్య కేంద్రం పీకర్ కాలనీ, కడకట్ల పరిధిలోని 1, 31 వార్డులలో జరుగుతున్న డ్రై డే ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహనా కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. ప్రజలందరూ ఆరోగ్య నియమాలు పాటించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, నీటినిల్వలు లేకుండా చేసుకుంటే వారానికొకసారి పాటించే డ్రై డే పాటించినట్లయితే దోమల ద్వారా వచ్చే వ్యాధులను అరికట్టవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు జయమేరీ, మల్లిక, రమణ, అంగన్వాడీ సిబ్బంది, ఆశాలు స్వాతి, దుర్గ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టీల్ గ్లాసులు, కంచాలు అందజేత

ఆచంట : విద్యార్థులకు మధ్యాహ్న భోజన వినియోగం నిమిత్తం రూ.8 వేల విలువ చేసే స్టీలు కంచాలు, స్టీలు గ్లాసులను మానవత అభివృద్ధి కమిటీ డైరెక్టర్ నెక్కంటి వేణుగోపాల్ కృష్ణ సొంత నిధులతో అందజేశారు. ఆచంట మానవత మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్‌విఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మండల శాఖ అధ్యక్షులు కుక్కల లీలా ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎన్.శ్రీదేవి ఆధ్వర్యంలో అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ 2 పి.రాజేంద్రప్రసాద్, సంస్థ గౌరవ డైరెక్టర్ కొల్లేపర్ల వెంకన్న బాబు, ఛైర్మన్ నంబూరి అంజిబాబు, కో ఛైర్మన్ వేంద్ర శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బొక్కా రామకృష్ణ పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

యలమంచిలిలో..

యలమంచిలి : మండలంలోని దొడ్డిపట్ల, యలమంచిలి, చించినాడ గ్రామాలలో విలేజ్ హెల్త్ న్యూట్రీషియన్ డే కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఎసిడిపిఒ పి.నాగరత్నం, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ హసీనా, హెల్త్ డిపార్ట్మెంట్ సిహెచ్ఒ.సత్యవతి పాల్గొని గర్భిణులకు బరువు, ఇతర చెకప్‌లను నిర్వహించి పలు ఆరోగ్య సూచనలు చేయడంతో పాటు బాల సంజీవిని సరుకులను ఏవిధంగా ఉపయోగించుకోవాలో వివరించారు. అంగన్వాడీ కార్యకర్తలు వి.పద్మశ్రీ, బి.రజని పాల్గొన్నారు.

మొగల్తూరు : పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుస్తుందని ఐసిడిఎస్ సిడిపిఒ బి.ఊర్మిళ అన్నారు. విహెచ్ఎన్‌డి(విలేజ్ హెల్త్ న్యూట్రీషియన్ డే) సందర్భంగా సిడిపిఒ మొగల్తూరులోని గొల్లగూడెం శాలిపేట, కొత్తకాయల తిప్ప, కొత్తపాలెం తదితర గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో ఆమె శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఆయా కార్యక్రమాల్లో అంగన్వాడీ పర్యవేక్షకురాలు విజయలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు జి.పెద్దింట్లు, పి.త్రివేణి, ఎ.సీతారత్నం, ఎల్.నాగలక్ష్మి, పి.మంగామని, ఆశావర్కర్లు ఉన్నారు.

ఉండి: గర్భిణులకు, చిన్నారులకు పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని యండగండి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది సూచించారు. యండగండి సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో శుక్రవారం పౌష్టికాహారంపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎఎన్ఎం డి.రామలక్ష్మి పాల్గొన్నారు.

పాలకొల్లు రూరల్: గుత్తులవానిపేట అంగన్వాడీ కార్యాలయం వద్ద బాలింతలకు, గర్భిణులకు ఐసిడిఎస్ అధికారిని ఇందిర అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సత్యవేణి, మహిళా సంరక్షణ కార్యదర్శి, ఎఎన్ఎం, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

పారిశుధ్య సమస్యలు పరిష్కరించాలి

మున్సిపల్ ఛైర్‌పర్సన్ వెంకట రమణ

మాట్లాడుతున్న వెంకటరమణ

నరసాపురం : రానున్న సంక్రాంతి పండుగ దృష్ట్యా నరసాపురం పట్టణంలో లైటింగ్, తాగునీరు, పారిశుధ్యం తదితర సమస్యలు లేకుండా సక్రమంగా జరిగేటట్లు చూడాలని, దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకి ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని నరసాపురం పురపాలక ఛైర్‌పర్సన్ బర్రె వెంకటరమణ జయరాజు అన్నారు. శుక్రవారం నరసాపురం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఎం.అంజయ్యతో కలిసి ఛైర్‌పర్సన్ మున్సిపల్, సచివాలయం సిబ్బందితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట రమణ మాట్లాడుతూ ఇంటి పన్నులు, కుళాయి పన్నుల బకాయిలు పట్టణ ప్రజలు సకాలంలో చెల్లించి పురపాలక సంఘంనకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో వైస్ ఛైర్‌పర్సన్ కామన నాగిని, కమిషనర్ ఎం.అంజయ్య పాల్గొన్నారు.

ఆటో బోల్తా : తప్పిన ప్రమాదం

నరసాపురం : నరసాపురం పట్టణం 216 జాతీయ రహదారిపై రుస్తుంబాద బల్లకట్టు వద్ద శుక్రవారం ఉదయం స్కూల్ పిల్లలతో వస్తున్న ఆటో అదుపు తప్పి హైవే రోడ్డు పక్కన ఉన్న గోతులో పడింది. స్థానికుల వివరాల ప్రకారం సీతారామపురం నుంచి నరసాపురం టౌన్‌కు కళాశాల విద్యార్థులతో వెళ్తున్న ఆటోకి మోటార్ సైకిల్ రావడంతో ఆటో అదుపు తప్పి బోల్తా కొట్టింది. ఆ సమయంలో ఆటోలో డ్రైవర్‌తో పాటు ఏడుగురు పిల్లలు ఉన్నారు. ఎవరికీ ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. చిన్న చిన్న గాయాలతో బయటపడ్డారు. ప్రమాదంలో ఆటో నుజ్జునుజ్జు అయింది. గాయపడిన పిల్లల్ని పట్టణంలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స చేశారు. విషయాన్ని తెలుసుకున్న తల్లితండ్రులు అస్పత్రికి వచ్చి పిల్లల్ని ఇంటికి తీసుకెళ్లారు. ఇటు పోలీసులు సంఘటనా స్థలాన్ని చేరుకుని ప్రమాదానికి కారణాలపై ఆరా తీశారు. టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

సిపిఎం జిల్లా మహాసభ చిత్రమాలిక

భారీ ప్రదర్శనలో పాల్గొన్న నేతలు

మాట్లాడుతున్న కళ్యాణి

నృత్యం చేస్తున్న చిన్నారులు

కోలాటం చేస్తున్న మహిళలు

బహిరంగ ప్రదర్శనలో పాల్గొన్న ప్రజలు

నృత్యం చేస్తున్న కళాకారులు

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే

ఘనంగా 194వ జయంతి వేడుకలు

ఆచంట : ఎంఇఒ, ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సిబ్బంది

యలమంచిలి : మండలంలోని చించినాడ హైస్కూలు, మెయిన్, ఎంపిపి స్పెషల్ ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి ఉత్సవాలు ఐద్వా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా నాయకురాలు సరిపల్లి జయప్రభ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని సావిత్రిబాయి పూలే జయంతి జరుపుకోవడం చాలా సంతోషకరమైన విషయమని, సావిత్రిబాయి పూలే ఆశయాలను ప్రతిఒక్కరూ ముందుకు తీసుకువెళ్లాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జెడ్‌పిహెచ్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఆర్.శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

గణపవరం : స్త్రీలకు విద్యనందించడానికి జీవితాంతం కృషిచేసిన భారత మొట్ట మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అని గణపవరం డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ పి.నిర్మలాకుమారి అన్నారు. సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా స్థానిక కాలేజీ ఆవరణలో ఏర్పాటు చేసిన పూలే జయంతి సభలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పి.మధురాజు, లెక్చరర్లు సిహెచ్.చైతన్య, కె.స్వరూపరాణి, జి.వెంకటరమణ, టి.అక్కిరాజు, ఎన్‌విఎస్‌బి.శ్రీనివాస్ రావు, షేక్ పర్విన్, బి.రాణిదుర్గా పాల్గొన్నారు.

ఆచంట : భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సర్పంచి కోట సరోజిని అన్నారు. ఆచంట పంచాయతీ కార్యాలయం వద్ద సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఇఒ ఎ.ఉషారాణి, ఉపాధ్యాయురాలు పూడి ధనలక్ష్మి, డి.పుష్పలతలను ఘనంగా సన్మానించి సత్కరించారు. సెక్రెటరీ జివిఎల్ నరసింహారావు, విఆర్ఒలు సీతారాం, రాజబాబు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మొగల్తూరు : మండల కేంద్రం మొగల్తూరులోని పెనుమత్స రంగరాజు జెడ్‌పి ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వర్తమాన రవిశంకర్ సర్కార్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కొల్లాటి బ్రహ్మయ్య, యుటిఎఫ్ అసోసియేట్ ఎస్.ఉషా మాధవి, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

తాడేపల్లిగూడెం : స్త్రీ విద్యపై ప్రప్రథమంగా గళమెత్తిన ఉద్యమకారిణి, ఆదర్శ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని జనసేన యువనేత బొలిశెట్టి రాజేష్ పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలను శుక్రవారం జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అడపా ప్రసాద్, అడబాల నారాయణమూర్తి, గుండుమోగుల సురేష్, కేశవభట్ల విజయ్, దినేష్, ముఖేష్, వర్ధన కాశి పాల్గొన్నారు.

నరసాపురం : సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని విజయవాడలోని భారత చైతన్య యువజన అధ్యక్షులు బోడే రామచంద్రయాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారాలు అందజేశారు. విద్యా రంగ అభివృద్ధికి, పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి, వివిధ అంశాలతో కృషిచేస్తున్న నరసాపురంకు 10వ వార్డు మున్సిపల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల హెచ్ఎం వెంపరాల సూర్య సత్య నాగలక్ష్మిని ఘనంగా సత్కరించారు. ఆమెకు సీనినటి రేణుదేశాయ్ చేతుల మీదుగా జ్ఞాపిక, సర్టిఫికెట్, సిల్వర్ కాయిన్ అందించారు. ఇటీవలే నాగలక్ష్మి గుజరాత్‌లోని పాలన్పూర్ యునివర్సిటీ నుంచి ప్రసంశా పత్రాన్ని అందుకున్నారు. ఇంగ్లీష్ బాషాభివృద్ధిపై ఆమె చేస్తున్న పరిశోధన అంశాలకు గాను యూనివర్సిటీ ప్రసంశించిన విషయం తెలిసిందే.

ఆకివీడు : భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో జరిగింది. సంఘం పట్టణ కార్యదర్శి డోకల రవితేజ పూలే చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఐకెపి యానిమేటర్లు కన్యాకుమారి, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

పాలకొల్లు : పాలకొల్లులోని శ్రీఅద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ కళాశాల స్వయం ప్రతిపత్తిలో శుక్రవారం మహిళా సాధికారిక విభాగం వారు ప్రిన్సిపల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి అధ్యక్షతన సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కళాశాల పూర్వ విద్యార్థి జి.సుబ్బారావు, ఐక్యు ఎసి కోఆర్డినేటర్ కె.భద్రాచలం పాల్గొన్నారు.

దావా సమన్లు

IN THE COURT OF THE HON'BLE V ADDL. DISTRICT JUDGE AT GUNTUR
O.S.NO. 211/2014

Between:
Mudigonda Srinivasa Rao ... Plaintiff
And
M/s Viswas Real Estate & Infrastructure India Ltd.,, Rep. by its Mg. Director K.Satyanarayana and others ..Defendants
To,
D-47: Shaik Habibunnisha W/o Hussaian Vali, Door No.7D-2-10/2, Picchgunta, Near Everst School, Thrupu Veedhi, West Godavari.
D-83: Guthula Vara Prasad, S/o.Gandhi, R/o.Door No.19-5, Main Road, Mogilthuru, West Godavari Dist

పై నెంబరు దావాలో ప్రతివాదికి సమన్లు నిమిత్తం పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పైన ఉదహరించిన ప్రతివాది ది.09-01-2025 న ఉ॥గం॥10-30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీపరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేది: 09-01-2025

యడ్లపల్లి కోటేశ్వరరావు, వాది తరపు అడ్వకేట్, 2/18, బ్రాడీపేట, గుంటూరు సెల్: 9397107449

గృహ నిర్మాణ శాఖ ఇఇగా శ్రీనివాసరావు

నరసాపురం : నరసాపురం డివిజన్ గృహ నిర్మాణ సంస్థ ఇఇగా ఎం.శ్రీనివాసరావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు కొవ్వూరు డిఇఇగా పనిచేసిన ఆయన ఉద్యోగోన్నతిపై ఇఇగా ఇక్కడికి వచ్చారు. గతంలో శ్రీనివాసరావు నరసాపురం ఎఇగా పనిచేశారు. బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావును డిఇఇ పి.వెంకటేశ్వరరావు, ఎఇ ఎంఎస్ వి.రవీంద్ర, వర్క్ ఇన్‌స్పెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా గృహ నిర్మాణాలు సిబ్బంది సహకారంతో వేగవంతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం ప్రభుత్వ విప్, ఎంఎల్‌ఎ బొమ్మిడి నాయకర్ కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

నమూనా ప్రశ్నాపత్రాల పంపిణీ అభినందనీయం

యుటిఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణమోహన్, శ్రీనివాసులు

మొగల్తూరు : ప్రభుత్వ పాఠశాలలలోని విద్యార్థుల కోసం నమూనా ప్రశ్నాపత్రాలను ముద్రించి ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమని యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు చింతపల్లి కృష్ణమోహన్, చింతలపూడి శ్రీనివాసులు అన్నారు. మండలంలోని ఎనిమిది జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులకు నరసాపురంకు చెందిన శివాజీ గోల్డ్ వ్యాపార సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన పదవ తరగతి నమూనా ప్రశ్నా పత్రాలను శుక్రవారం విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సుమారు రూ.24 వేలు వెచ్చించి 317 మంది విద్యార్థులకు నమూనా ప్రశ్న పత్రాలను అందించారని వారు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కొల్లాటి బ్రహ్మయ్య ఉన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

నరసాపురం : నరసాపురం జనసేన కార్యాలయంలో శుక్రవారం పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. అనారోగ్యానికి గురై చికిత్స చేయించుకుని ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న నలుగురు బాధితులకు వైద్య ఖర్చుల నిమిత్తం మొత్తం రూ.6.85 లక్షల చెక్కులను ప్రభుత్వ విప్, ఎంఎల్‌ఎ బొమ్మిడి నాయకర్, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ పేద ప్రజల కష్టాలను నివారించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన కలిగి వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సిపిఎం జిల్లా మహాసభకు తరలిన నేతలు

తణుకు : సిపిఎం రానున్న కాలంలో ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం సాగిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పివి.ప్రతాప్, పట్టణ కార్యదర్శి అడ్డగర్ల అజయ కుమారిలు తెలిపారు. శుక్రవారం జిల్లా మహాసభలు భీమవరంలో జరుగుతున్న తరుణంలో మండలం నుంచి భారీగా తరలివెళ్లారు. భీమవరంకు 100 బైక్‌లతో ర్యాలీగా, ట్రైన్‌లలో వెళ్లారు. ఈ కార్యక్రమంలో గుబ్బల గోపీ, కె.నాగరత్నం, గార రంగారావు, వెంకటేశ్వరావు, అంబటి రామకృష్ణ పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : శుక్ర, శని, ఆదివారాలలో భీమవరంలో జరుగుతున్న 26వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం తాడేపల్లిగూడెం నుంచి భీమవరం మోటార్ సైకిళ్లపై ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కరెడ్ల రామకృష్ణ, జవ్వాది శ్రీను, గొన్నాబత్తుల నాగేశ్వరరావు, మడక రాజు, సిపిఎం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆకివీడు : భీమవరంలో జరుగుతున్న సిపిఎం జిల్లా మహాసభలకు ఆకివీడు నుంచి పార్టీ కార్యకర్తలు, నాయకులు భారీగా తరలి వెళ్లారు. శుక్రవారం మధ్యాహ్నం ఇక్కడ నుంచి సుమారు 300 మంది కార్యకర్తలు సిపిఎం జిందాబాద్ అంటూ కదిలారు. పార్టీ ఏరియా కార్యదర్శి కె.తవిటి నాయుడు అధ్యక్షతన బృంద సభ్యులు వెళ్లారు. పార్టీ నాయకులు పెంకి అప్పారావు, జి.ధనుష్, బి.రాంబాబు వహించారు.

రేషన్ షాప్ సీజ్

ప్రజాశక్తి - భీమవరం టౌన్

భీమవరం పట్టణం శుక్రవారం రేషన్ షాపు 0584019లో కందిపప్పు, షుగర్ సరుకులలో వ్యత్యాసం ఉన్నందున్న సదరు షాపుని సీజ్ చేసి 6ఎ కేసు నమోదు చేసినట్లు సివిల్ సప్లై ఆర్ఐ సురేష్ తెలిపారు. రేషన్ షాప్‌ల వద్ద సక్రమంగా లబ్ధిదారులకు రేషన్ సరుకులు అందించాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

భూ హక్కు కల్పించాలని రైతుల వినతి

ప్రజాశక్తి - మొగల్తూరు

తమ భూములకు హక్కులు కల్పించాలని కోరుతూ తహశీల్దార్ కె.రాజ కిషోర్‌కు పలువురు రైతులు వినతి పత్రాలు అందించారు. మండలంలోని పాతపాడు, జగన్నాథపురం గ్రామాల్లో శుక్రవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సుల్లో గతంలో మాదిరిగా తమ భూములకు రిజిస్ట్రేషన్లు అనుమతి ఇవ్వాలని, హక్కులు కల్పించాలని వినతి పత్రాలు అందించారు.

ఉండి: రైతులకు, ప్రజలకు తీవ్ర నష్టం కలిగించే భూ రీ సర్వేను పూర్తిగా రద్దు చేయాలని యండగండి వినియోగదారుల సంఘం కార్యదర్శి పివిఎస్.గోపాలకృష్ణంరాజు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అనుభవం లేని సర్వేయర్లను నియమించడం వల్ల, వారి నిర్లక్ష్యం కారణంగా రీ సర్వేలో చాలామంది రైతులు, ప్రజలు తమ భూములను కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని ఆ ప్రకటనలో కోరారు.

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు జనాలు లేక వెలవెలబోతున్నాయి. శుక్రవారం ఉండి మండలం పెదపుల్లేరు గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో కేవలం 6 అర్జీలు మాత్రమే వచ్చాయి. రెవెన్యూ సదస్సులు ప్రారంభంలో అన్ని రకాల సమస్యలపై అర్జీలు అందుకుంటామని అధికారులు చెప్పగా నేడు కేవలం భూ సమస్యలపై మాత్రమే అర్జీలు అందుకోవడంతో ప్రజలు రెవెన్యూ సదస్సులపై అంతగా ఆసక్తి చూపెట్టలేదని పలువురు గుసగుసలాడుకుంటున్నారు. మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రేవు కార్తీక్, గ్రామపంచాయతీ కార్యదర్శి శివాజీ పాల్గొన్నారు.

పెనుగొండ : గత ప్రభుత్వంలో డ్రోన్ సర్వే తప్పులతడకని, ఆ సర్వే అవకతవకలు సరిచేసి భూ యజమానుదారులకు సరైన న్యాయం చేయడానికే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను చేపట్టిందని మాజీ మంత్రి, ఆచంట ఎంఎల్‌ఎ పితాని సత్యనారాయణ అన్నారు. మండలంలోని సిద్ధాంతం పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం రెవెన్యూ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలు అధికారులు సమీక్షించి, పరిశీలించి ప్రతిదానికి సమాధానం చెబుతారని అన్నారు.

శ్రీయుత గౌరవ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ఖమ్మం
ఐ.పి. నెం. 2/2023

బిట్వీన్ :
దొడ్ల లింగయ్య ....పిటిషనర్
మరియు
దండా సరిత .... రెస్పాండెంట్

పబ్లిక్ నోటీస్/ సమన్లు

రెస్పాండెంట్ నెం.11 : గోకవరపు విజయపాల్, తండ్రి : పాపయ్య, వయస్సు : 64 సం.లు, వృత్తి : వ్యాపారం, నివాసం : ఇ.నెం. 1-24-1, రాఘవపురం మెయిన్ రోడ్, ద్వారకాతిరుమల మండలం, పశ్చిమగోదావరి జిల్లా. ఎ.పి.

ఇందుమూలముగా పై పేరు వారికి తెలియ జేయునది ఏమనగా! మీపై దొడ్ల లింగయ్య, తండ్రి : పాపయ్య, నివాసం : ఇ.నెం. 15-20-309/417, యుపిహెచ్ కాలనీ, ఖమ్మం సిటి గారు మీపైన ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, ఖమ్మం కోర్టు నందు Insolvancy Petition (I.P) కేసు వేసినారు. ఇట్టి కేసులో మీరు ప్రతివాదిగా ఉన్నారు. మీరు కోర్టు నుండి వచ్చిన సమన్లు తీసుకోకుండా కాలయా పన చేసినా కారణంగా గౌరవ కోర్టు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియపరచడం జరిగింది. కావున మీరు ది. **29-01-2025న ఉ.గం. 10.30 ని॥లకు** మీరు స్వయంగా గానీ మీ న్యాయవాది ద్వారా గాని కోర్టుకు హాజరు కాగలరు. లేని యెడల కోర్టు వారు మీపై తీసుకునే చర్యలకు మీరే బాధ్యులు.

//కోర్టు వారి అనుమతితో//

వై. రవికుమార్
న్యాయవాది, ఖమ్మం.
సెల్ : 7013030765

మహారాజశ్రీ 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, తణుకు
O.S.No.476/2020

బిట్వీన్:
బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆలమూరు బ్రాంచి ...వాది
మరియు
వెలిగట్ల జానకి మరియొకరు ...ప్రతివాదులు
To.
Defendant No.1: Veligatla Janaki, W/o.Raghavulu, H/FM, A.a. 54 Yrs, Agriculture, Gaggiparru (V), Elamanchili Mandal, W.G., A.P.
Defendant No.2: Vemula Chiranjeevi, S/o.Suranna, H/M, 61 Yrs, Agriculture, Sambhunipeta, Palakollu, Palakollu (M), W.G., A.P.

పై నంబరు దావాలో ప్రతివాదులయిన మీరు కోర్టు వారు పంపిన నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీకోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది.**10.01.2025**వ తేదీకి వాయిదా వేసినారు. కావునా ఆరోజు ఉదయం 10.30 ని॥లకు మీరు శ్రీ పైకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

CH.Durga Poornima
Advocate, Eluru. Cell:7386441140

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి. నెం: 81/2023
ఇన్
ఓ.ఎస్. నెం: 323/2022

యడ్లపల్లి సుబ్బారావు .... డి.హెచ్.ఆర్
వర్సెస్
తమన్న వెంకటమహాలక్ష్మి ..... జె.డి.ఆర్
టు,
జె.డి.ఆర్:
తమన్న వెంకటమహాలక్ష్మి, భర్త: నగేష్
H.O. పిహెచ్‌సి సెంటర్
ప్రస్తుతం నివాసం: తాడిమళ్ల (గ్రామము)
నిడదవోలు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.

ఈ నెంబరు డి.హెచ్.ఆర్. నీ తాలూకు జీతమును జప్తు చేసి ఈ నెంబరు డిక్రీ బాకీలోనికి వసూలు ఇప్పించవలసినదిగా కోరుతూ ఈ ఇ.పి.ని దాఖలు చేసియున్నారు. ఇందుకు నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో 20-01-2025వ తేదీ ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయముగా కానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
వాయిదా: 20-01-2025

వి.కాశయ్య, బిఎస్‌సి, బిఇడి, ఎల్ఎల్‌బి
డిహెచ్ఆర్ తరపు అడ్వకేట్
మార్కాపురం.

6న గ్రామసభ

భీమవరం : ఆకివీడు, ఉండి, పెంటపాడు, గణపవరం, కాళ్ల మండలాలలో ఎకో-సెన్సిటివ్ జోన్ ఖరారుపై జనవరి 6న గ్రామసభలను నిర్వహించనున్నట్లు ఎకో సెన్సిటివ్ జోన్ జిల్లా మానిటరింగ్ కమిటీ ఛైర్మన్, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. కొల్లేరు అభయారణ్యం చుట్టు పక్కల ఎకో-సెన్సిటివ్ జోన్ ఖరారు చేయడంపై గ్రామసభలను నిర్వహించి, ప్రజలనుంచి అభిప్రాయాలను స్వీకరించనున్నట్లు తెలిపారు.

మహారాజశ్రీ 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, తణుకు
O.S.No.461/2020

బిట్వీన్:
బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆలమూరు బ్రాంచి ...వాది
మరియు
తొంటా వెంకటరాజు మరియొకరు ...ప్రతివాదులు
To.
Defendant No.1: Thonta Venkata Raju, S/o.Satyavenkata Prasad, H/M, A.a.49 Yrs, Agriculture, Palakollu Town & Mandal, W.G., A.P.
Defendant No.2: Pajjuri Ramesh, S/o.Malleswara Rao, A.a.39 Yrs, H/M, Agriculture, D.No.19/5/11, Bangaruvari Cheruvu Gattu, Palakollu, Palakollu (M), W.G., A.P.

పై నంబరు దావాలో ప్రతివాదులయిన మీరు కోర్టు వారు పంపిన నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీకోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది.**19.03.2025**వ తేదీకి వాయిదా వేసినారు. కావునా ఆరోజు ఉదయం 10.30 ని॥లకు మీరు శ్రీ పైకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

CH.Durga Poornima
Advocate, Eluru. Cell:7386441140

మహారాజశ్రీ 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, తణుకు
O.S.No.491/2020

బిట్వీన్:
బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆలమూరు బ్రాంచి ...వాది
మరియు
తొంటా గోపాలక్రిష్ణ మరియొకరు ...ప్రతివాదులు
To.
Defendant No.1: Thonta Gopala Krishna, W/o.Veeraraghavulu, H/M, A.a. 46 Yrs, Agriculture, Gaggiparru (V), Elamanchili Mandal, W.G., A.P.
Defendant No.2: Vemula Chiranjeevi, S/o.Suranna, H/M, 61 Yrs, Agriculture, Sambhunipeta, Palakollu, Palakollu (M), W.G., A.P.

పై నంబరు దావాలో ప్రతివాదులయిన మీరు కోర్టు వారు పంపిన నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీకోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది.**19.03.2025**వ తేదీకి వాయిదా వేసినారు. కావునా ఆరోజు ఉదయం 10.30 ని॥లకు మీరు శ్రీ పైకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

CH.Durga Poornima
Advocate, Eluru. Cell:7386441140

మహారాజశ్రీ 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, తణుకు
O.S.No.482/2020

బిట్వీన్:
బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆలమూరు బ్రాంచి ...వాది
మరియు
వేముల రాజేశ్వరరావు మరియొకరు ...ప్రతివాదులు
To.
Defendant No.1: Vemula Rajeswara Rao, S/o.Venkataratnam, H/M, A.a. 54 Yrs, Agriculture, Gaggiparru (V), Elamanchili Mandal, W.G., A.P.
Defendant No.2: Donga Someswara Rao, S/o.Venkata Rao, H/M, A.a.35 Yrs, Agriculture, Yadla Bazar, Palakollu Town & Mandal, W.G., A.P.

పై నంబరు దావాలో ప్రతివాదులయిన మీరు కోర్టు వారు పంపిన నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీకోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది.**19.03.2025**వ తేదీకి వాయిదా వేసినారు. కావునా ఆరోజు ఉదయం 10.30 ని॥లకు మీరు శ్రీ పైకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

CH.Durga Poornima
Advocate, Eluru. Cell:7386441140

బహిరంగ ప్రకటన

ప.గో.జిల్లా, పాలకొల్లు పట్టణం, పాలకొల్లు బ్రాడీపేటకు చెందిన గుబ్బల పార్థసారథి S/o.సత్యనారాయణ గారు మాకు యిచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా.. మా క్లయింటు ది.**20-11-2024**న పెనుమదం గ్రామం నుండి పాలకొల్లు వస్తుండగా తన మోటార్‌సైకిల్‌లో పెట్టుకున్న కాగితములు ఉన్న కవరు పడిపోయినది. కవరులో ఉన్న కాగితాలు వివరములు :
1.0012209550 నెంబరు గల 100/- ఖాళీ NJ స్టాంపు పేపరు సంతకం చేసి ఉన్నది.
2.0012209551 నెంబరు గల 100/- ఖాళీ NJ స్టాంపు పేపరు సంతకం చేసి ఉన్నది.
3.8282 నెంబరు గల 22/5/2024 తేది 10/- ఖాళీ NJ స్టాంపు పేపరు సంతకం చేసి ఉన్నది.
4.8283 నెంబరు గల 22/5/2024 తేది 10/- ఖాళీ NJ స్టాంపు పేపరు సంతకం చేసి ఉన్నది.
5.781431 నెంబరు గల SBI, Palakol బ్యాంకు ఖాళీ చెక్కు సంతకం చేసి ఉన్నది.
6.781465 నెంబరు గల SBI, Palakol బ్యాంకు ఖాళీ చెక్కు సంతకం చేసి ఉన్నది.
7.రెండు ఖాళీ ప్రాంశరీనోట్లు - సంతకం చేసి ఉన్నవి.
8.Ap 23396783680794v- 100/- stamp
9. Ap 23397779475837v- 100/- stamp
10. Ap 23295646818872v 50/- stamp
11. Ap23258772065490v 50/- stamp

పై కాగితాలు గల కవరు, మరికొన్ని విలువైన పత్రాలు గల కవరు మా క్లయింటు తన స్నేహితుని వద్ద బాకి తీర్చివేసి తెచ్చుకొనుచుండగా కవరుతో సహా మోటార్‌సైకిల్ వేగంలో పడిపోయినవి. దొరికిన వారు మా క్లయింటు ఫోన్ నెంబరు 9441429824 గాని, ఈ క్రింది న్యాయవాది నెంబరుకు గాని తెలుపగలరు. అందజేసిన వార్కి మంచి బహుమతి ఇవ్వబడుతుంది. మా క్లయింటు పోగొట్టుకున్న కాగితములు ఎవరైన Miss use చేసిన యెడల మా క్లయింటుతీసుకునే సివిల్ క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురు.

పాలకొల్లు **అప్పారి హరిబాబు**
ది.28-11-2024 న్యాయవాది, రాజోలు.